# చిట్టి కథ

- జెన్



## కాశీ యాత్ర

'కాశీకి..
రెండు టికెట్లు.
ఒకటి నాకు.
ఒకటి నాన్నకు'
చేతిలోని అస్థికల
పాత్రను
సీట్లో పెడుతూ
కండక్టరుకు
చెప్పాడు.




## ఇన్వెస్ట్

ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్
విడాకుల నోటీసు
అందుకున్నాడు.
బంధాల కోసం
సమయాన్ని
ఇన్వెస్ట్ చేయడం
మరిచిపోయాడు
మరి!



## ధైర్యం

శాడిస్ట్ భర్తను
వదిలించుకునే
ధైర్యం ఇచ్చాడు.
'నన్ను పెళ్లి
చేసుకుంటావా?'
అని అడిగేంత
ధైర్యం మాత్రం
చేయలేకపోయాడు.



## వీడ్కోలు

ఇష్టమైనవాళ్లకు
ఇష్టమైంది ఇచ్చి
సాగనంపడం
మా కుటుంబ
సంప్రదాయం.
అందుకే..
చిరునవ్వుతో
ఆమెకు వీడ్కోలు
పలికాను.
అంతిమయాత్ర
మొదలైంది.



## వలస

ఊరికెళ్లడం
ఉత్సాహకరం.
ఊరొదిలి వెళ్లడమే
బాధాకరం.
ఓ కుటుంబం
కరువు యాత్ర!